


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 102 | 30-06-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## విజయ్ ప్రభుత్వం కూలడం ఖాయం

### అది ఎంతో దూరం లేదన్న మాజీ సిఎం స్టాలిన్

తమిళనాడు రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ తాజాగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం ఐదేళ్ల పూర్తి పదవీకాలాన్ని పూర్తి చేయదని స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే మూడు నుంచి ఆరు నెలల్లో విజయ్ మైనారిటీ ప్రభుత్వం కూలిపోవచ్చని స్టాలిన్ అన్నారు. ఇది నిలబడే ప్రభుత్వం కాదంటూ ప్రకటన చేశారు. తాజాగా డీఎంకేలో కొందరు కార్యకర్తల చేరిక సందర్భంగా నిర్వహించిన సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు.

2



## అయోధ్య రామాలయ నిధుల దుర్వినియోగం

### అత్యవసర విచారణకు సుప్రీం తిరస్కరణ

### అంత తొందరెందుకని పిటిషన్‌కు ధర్మాసనం ప్రశ్న

అయోధ్య రామాలయంలో విరాళాల దుర్వినియోగం వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషనర్ కోరారు.

2



## అన్నాడిఎంకెలో కొనసాగుతున్న రాజీనామాలు

2

తమిళనాడు రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడిఎంకెకు చెందిన మరో ఎమ్మెల్యే రాజీనామా చేశారు. మాజీ రవాణా శాఖ మంత్రి, కరూర్ ఎమ్మెల్యే ఎంఆర్ విజయభాస్కర్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏఐఏడీఎంకేకు రాజీనామా చేసిన ఎమ్మెల్యేల సంఖ్య ఆరుకు చేరింది.

# గ్రామీణాభివృద్ధి పథకాల్లో తెలంగాణ వెనకబాటు

### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

గ్రామీణ పథకాల అమలులో తెలంగాణ వెనుకబడి ఉందని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయా పథకాల అమలును పరిశీలించినప్పుడు ఇది కనిపించిందన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంపై ఆయన వ్యాఖ్యలు చేశారు. సోమవారం న్యూఢిల్లీలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 27 రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం గురించి ఆయన మాట్లాడుతూ.. పీఎంజీఏసీపై రహదారుల పనులు వేగవంతం కావాలని చెప్పారు. పెండింగ్ రహదారి పనులు పూర్తి చేయాలని సూచించారు.

2






## ఖమ్మంలో భారీ వర్షాలతో సిఎం ఆశీర్వాద సభ రద్దు

2

### నేడు శిల్పకలా వేదికగా రైతభరోసా నిర్వహణ

ఖమ్మం జిల్లా మధిరలో మంగళవారం జరగాల్సిన రైతు ఆశీర్వాద సభ రద్దయ్యింది. వర్షాల కారణంగా సభ నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో మధిరలో జరగాల్సిన సీఎం రేవంత్ రెడ్డి సభలో మార్పులు చేశారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం హైదరాబాద్ శిల్పకళా వేదికకు మార్చారు. సాయంత్రిం ఈ వేదికలో రైతుభరోసా పంపిణీ సదస్సు నిర్వహించనున్నారు. ఇక్కడి నుంచే ముఖ్యమంత్రి.. రైతుభరోసా నిధులను విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని మంత్రులు, అధికారులను సీఎం ఆదేశించారు.

## కొడంగల్‌లో 33వేల డూప్లికేట్ ఓట్లు




### రేవంత్ గెలిచింది ఆ ఓట్లతోనే టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

దేశంలో ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ జరిగిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిలో 7 వేల ఓట్లు తీసేశారని.. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

2

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

హైదరాబాద్,

గత రెండ్రోజులు పెరుగుదల నమోదు చేసిన బంగారం ధరలు మళ్లీ కాస్తంత తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,43,940గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,31, 940గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో ఒక కిలో వెండి ధర రూ.2,44,900గా ఉంది.



## అయోధ్య విరాళాల దుర్వినియోగం

### అరెస్టయిన వారి పక్షాన వాదించబోమన్న లాయర్లు

అయోధ్య

అయోధ్య బార్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో అరెస్టయిన ఎనిమిది మంది నిందితుల తరఫున తమ సంఘానికి చెందిన ఏ న్యాయవాదీ కోర్టులో వాదించరాదని బార్ అసోసియేషన్ సోమవారం సంచలన తీర్మానం చేసింది. ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించే న్యాయవాదులపై రూ.5 లక్షల జరిమానా విధిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాళికా శరణ్ మిశ్రా స్పష్టం చేశారు. నిందితులను స్థానిక కోర్టులో హాజరుపరిచిన రోజే నిర్వహించిన బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించారు. రామాలయానికి భక్తులు సమర్పించిన కానుకల దుర్వినియోగం ఆరోపణలు.. తమ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని బార్ అసోసియేషన్ తెలిపింది. అందువల్లే సభ్యులంతా ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. భవిష్యత్తు కార్యాచరణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామంది. ఇదే సమావేశంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్, ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా, ఆలయ నిర్మాణ ఇన్‌ఛార్జి గోపాల్‌రావుపై కేసు నమోదు చేయాలని కూడా బార్ అసోసియేషన్ తీర్మానించింది.

# జీవితం అంటే వందమీటర్ల పరుగుపందెం కాదు

### ఓపిక, నిలకడ శక్తితో చేపట్టిన పనులు పూర్తి చేయాలి

### వీబీఐటీలో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్‌లో నితిన్ నబీ

### వర్చువల్‌గా పలు జిల్లాల కార్యాలయాలు ప్రారంభం

### తెలంగాణలో బిజెపి అధికారానికి ఎంతో దూరం లేదని వ్యాఖ్య

జీవితం వంద మీటర్ల పరుగుపందెం కాదని.. మన ఓపికకు పరీక్ష అని భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ వీబీఐటీ క్యాంపస్‌లో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్‌లో ఆయన పాల్గొన్నారు. భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. రాజకీయాల్లో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారని ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. చిన్న వయసులోనే అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయాల్లోకి వచ్చాక నా భవిష్యత్తుపై గందరగోళంలో పడ్డాను. ఏ పని చేసినా నాదైన ముద్ర ఉండాలని గట్టిగా అనుకున్నాను. అప్పగించిన పనిని నిబద్ధతతో పూర్తి చేయడమే నా బలం. వేగంగా లక్ష్యాలు చేరాలనే ఆరాటంలో నేటి యువత ఉంది. ఏ పనినైనా ఓపిక, నిలకడ, శక్తితో చేసినప్పుడే ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదిలావుంటే రంగారెడ్డి జిల్లా రూరల్ భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని నితిన్ నబీన్ ఘనంగా ప్రారంభించారు. ఇదే సందర్భంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు వర్చువల్ విధానం ద్వారా మరో 9 జిల్లాల పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు.

2




అక్షరకలం

# విజయ్ ప్రభుత్వం కూలడం ఖాయం

## అది ఎంతో దూరం లేదన్న మాజీ సీఎం స్టాలిన్

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడు రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ తాజాగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం ఐదేళ్ల పూర్తి పదవీకాలాన్ని పూర్తి చేయదని స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే మూడు నుంచి ఆరు నెలల్లో విజయ్ మైనారిటీ ప్రభుత్వం కూలిపోవచ్చని స్టాలిన్ అన్నారు. ఇది నిలబడే ప్రభుత్వం కాదంటూ ప్రకటన చేశారు. తాజాగా డీఎంకేలో కొందరు కార్యకర్తల చేరిక సందర్భంగా నిర్వహించిన సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం స్థిరంగా కనిపించడం లేదని, రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో పరిస్థితులు ఎలా మారతాయో వేచి చూడాలని అన్నారు. 'మా ప్రగతిశీల కూటమిలోని కొన్ని పార్టీల వ్యూహాత్మక పొత్తు, మద్దతు వల్లే ఈ టీవీకే ప్రభుత్వం మనుగడ సాగించగలుగుతోంది' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఇది అస్థిరమైన ఏర్పాటు. ఈ వాహనం ఏ కూడలిలో అకస్మాత్తుగా ఆగిపోతుందో మనకు తెలియదు అందుకే నేను మీకు చెబుతున్నాను.. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. అవి మూడు నెలల్లో జరగవచ్చు, లేదా ఆరు నెలల్లో జరగవచ్చు. ఐదేళ్ల కాలం పాటు వేచి ఉండే స్థితిలో మనం లేము. ఎలాంటి రాజకీయ పరిస్థితికైనా నూటికి నూరు శాతం మనం సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు స్టాలిన్ సూచించారు.

# అయోధ్య రామాలయ నిధుల దుర్వినియోగం

## అత్యవసర విచారణకు సుప్రీం తిరస్కరణ

## అంత తొందరెందుకని పిటిషన్‌కు ధర్మాసనం ప్రశ్న

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

అయోధ్య రామాలయంలో విరాళాల దుర్వినియోగం వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషనర్ కోరారు. కోర్టు పర్యవేక్షణలో, నిర్ణీత కాలవ్యవధిలో దర్యాప్తు జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. అయితే ఈ పిటిషన్ అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరించింది. అయోధ్య రామమందిర విరాళాల నిధుల దుర్వినియోగం జరిగిందంటూ దాఖలైన పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వ్యవహారంపై సీబీఐతో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితులు లేవని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ, రామమందిర విరాళాల నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని, ఈ వ్యవహారంపై సీబీఐతో స్వతంత్ర విచారణ జరిపించాలని కోర్టును కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోందని, అందుకే స్వతంత్ర దర్యాప్తు అవసరమని ఆయన వాదించారు. ఇక, కేసు ఆలస్యమైతే ఎలక్ట్రానిక్ ఆధారాలు చెరిపివేసే అవకాశం ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కోర్టు, మెన్షన్ స్లిప్ సర్క్యులేట్ చేయాలని సూచించింది. అయితే ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితులు లేవని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తిరిగి ప్రారంభమైన వెంటనే ఈ కేసును లిస్ట్ చేసి విచారణ చేపడతామని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుతం ఈ అంశంపై అత్యవసర విచారణ అవసరం లేదని స్పష్టం చేసింది. ఈలోపే మిన్ను విరిగి మీద పడదు.. అంత తొందరెందుక'ని పిటిషనర్‌ను ప్రశ్నించింది. మరోవైపు, ఈ కేసులో నిందితుల పక్షాన ఎవరూ వాదించొద్దన్ని ÷జాబాద్ బార్ అసోసియేషన్ నిర్ణయించింది. 'ఈ కేసులో నిందితుల తరఫున ఎవరూ వాదించరు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే.. క్రమశిక్షణా చర్యలు ఎదుర్కోవలసి వస్తుంది. వారికి రూ.5లక్షలు జరిమానా విధిస్తాం' అని అసోసియేషన్ అధ్యక్షుడు కలికా ప్రసాద్ మిశ్రా మీడియాకు వెల్లడించారు. 2005లో కూడా అక్కడి న్యాయవాదులు ఇలాంటి నిర్ణయమే తీసుకున్నారు. ఆ ఏడాది రామ మందిరంపై దాడికి పాల్పడిన నిందితులను ఫైజజాబాద్ కోర్టు ముందు హాజరుపర్చగా.. వారి పక్షాన వాదించేందుకు ఎవరూ ముందుకురాలేదు.

# అన్నాడిఎంకెలో కొనసాగుతున్న రాజీనామాలు

## కరూర్ ఎమ్మెల్యే విజయభాస్కర్ రాజీనామా

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడు రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడిఎంకెకు చెందిన మరో ఎమ్మెల్యే రాజీనామా చేశారు. మాజీ రవాణా శాఖ మంత్రి, కరూర్ ఎమ్మెల్యే ఎంఆర్ విజయభాస్కర్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏఐఏడీఎంకేకు రాజీనామా చేసిన ఎమ్మెల్యేల సంఖ్య ఆరుకు చేరింది. విజయభాస్కర్ సోమవారం చెన్నైలోని రాష్ట్ర సచివాలయంలో అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌ను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. నిబంధనలను పరిశీలించిన అనంతరం విజయభాస్కర్ రాజీనామాను స్పీకర్ ఆమోదించినట్లు సమాచారం. దీంతో అసెంబ్లీలో ఏఐఏడీఎంకే బలం 41కు పడిపోయింది. రెండు వారాల క్రితం నలుగురు ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామాలు చేసి అధికార టీవీకేలో చేరారు. తాజాగా విజయ్ భాస్కర్ కూడా అదే బాటలో నడిచారు. ఆయన ఈరోజు అధికార టీవీకేలో చేరతారని వార్తలు వస్తున్నాయి. యలలిత మంత్రివర్గంలో విజయభాస్కర్ రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన 2021 ఎన్నికలలో కరూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి ఎన్నికయ్యారు. విజయభాస్కర్ రాజీనామాతో తమిళనాడులో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఖాళీ అయ్యాయి. వీటిల్లో విజయ్ వదులుకున్న తిరుచ్చి స్థానం కూడా ఒకటి. ఈ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది.

# ఖమ్మంలో భారీ వర్షాలతో సిఎం ఆశీర్వాద సభ రద్దు

## నేడు శిల్పకలా వేదికగా రైతభరోసా నిర్వహణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



ఖమ్మం జిల్లా మధిరలో మంగళవారం జరగాల్సిన రైతు ఆశీర్వాద సభ రద్దయ్యింది. వర్షాల కారణంగా సభ నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో మధిరలో జరగాల్సిన సీఎం రేవంత్ రెడ్డి సభలో మార్పులు చేశారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం హైదరాబాద్ శిల్పకళా వేదికకు మార్చారు. సాయంత్రం ఈ వేదికలో రైతుభరోసా పంపిణీ సదస్సు నిర్వహించనున్నారు. ఇక్కడి నుంచే ముఖ్యమంత్రి.. రైతుభరోసా నిధులను విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని మంత్రులు, అధికారులను సీఎం ఆదేశించారు. మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురంలో మంగళవారం రైతు ఆశీర్వాద సభ జరగాల్సి ఉంది. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై.. రైతుభరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. దాదాపు లక్ష మందితో సభ నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుని... అందుకు తగ్గట్టుగా జగన్నాథపురంలో ఏర్పాట్లు చేశారు. అయితే, రెండు రోజులుగా కురుస్తున్న భారీగా వర్షాలకు సభా ప్రాంగణంలో పెద్దఎత్తున వరద నీరు చేరుకుంది. దీంతో సభ నిర్వహించేందుకు అవకాశం లేదని మంత్రులు, సీఎంవో కార్యాలయానికి జిల్లా అధికారులు తెలియజేశారు. దీంతో ప్రభుత్వం మధిరలో సభను రద్దు చేసి.. సభా వేదికను హైదరాబాద్‌కు మార్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి రైతులు తమ తమ రైతు వేదికల నుంచి ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

# కొడంగల్‌లో 33వేల డూప్లికేట్ ఓట్లు

## రేవంత్ గెలిచింది ఆ ఓట్లతోనే

## టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



దేశంలో ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ జరిగిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిలో 7 వేల ఓట్లు తీసేశారని.. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడారు. సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని.. వీటిని తొలగించేందుకు ఏడేళ్లు పట్టిందని ప్రస్తావించారు. సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలో కేవలం 800 ఓట్లు మాత్రమే తొలగించారని కవిత అన్నారు. కొండగల్‌లో తాము వెరిఫై చేస్తే 33వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో డూప్లికేట్ ఓట్లు చాలా ఉన్నాయని తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి 32వేల మెజారిటీతో గెలిచారని అన్నారు. ఈ డూప్లికేట్ ఓట్లతోనే రేవంత్‌రెడ్డి గెలిచారని తమకు అనుమానం ఉందని చెప్పారు. కర్ణాటక నుంచి నోటు ట్రాన్స్‌ఫర్‌తో పాటు ఓటు ట్రాన్స్‌ఫర్ అయిందా అనే అనుమానం తమకు కలుగుతోందని కవిత పేర్కొన్నారు. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. 'సర్' దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రాల మధ్య ఉన్న డేటాను వెంటనే పరిశీలించాలని సూచించారు. హైదరాబాద్‌లో ఉన్న ఓటర్లకు ఏపీలో కూడా ఓటు ఉందని... ఎక్కడైనా ఒక చోటు మాత్రమే ఓటు ఉండేలా చూడాలని సూచించారు. ఇంటర్ స్టేట్ డూప్లికేట్ ఓట్లను తొలగించాలన్నారు. ఎన్నికల సంఘానికి ఈ విషయాలపై ఫిర్యాదు చేస్తామని కవిత పేర్కొన్నారు.

# గ్రామీణాభివృద్ధి పథకాల్లో తెలంగాణ వెనకబాటు

## కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి



గ్రామీణ పథకాల అమలులో తెలంగాణ వెనుకబడి ఉందని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయా పథకాల అమలును పరిశీలించినప్పుడు ఇది కనిపించిందన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంపై ఆయన వ్యాఖ్యలు చేశారు. సోమవారం న్యూఢిల్లీలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై మంత్రి ఆయన మాట్లాడుతూ.. పీఎంజీఎస్‌వై రహదారుల పనులు వేగవంతం కావాలని చెప్పారు. పెండింగ్ రహదారి పనులు పూర్తి చేయాలని సూచించారు. పీఎం ఆవాస్ సర్వే త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రితోపాటు ఉన్నతాధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని వారికి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ స్పష్టం చేశారు. అలాగే గ్రామాల అభివృద్ధే వికసిత్ భారత్‌కు పునాది కావాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన సూచించారు. జులై 1వ తేదీ నుంచి వికసిత్ భారత్ గ్రామీణ యోజన అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిధుల వాటా సమయానికి విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ కోరారు. గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో ముందంజలో ఉందంటూ ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ప్రశంసలు కురిపించారు. వీబీజీఆర్ఎంఏజీఐకి నోటిఫికేషన్ పూర్తి చేసిన రాష్ట్రాల జాబితాలో ఏపీ ఉందన్నారు.




శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 27 రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం గురించి జులై 2వ తేదీన తిరుపతిలో వీబీజీఆర్ఎంఏజీఐ ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ జాతీయ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆతిథ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశామన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నాణ్యతలో దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రాల్లో ఏపీకి స్థానం దక్కిందని మంత్రి శివరాజ్‌సింగ్ పేర్కొన్నారు.

# జీవితం అంటే వందమీటర్ల పరుగుపందెం కాదు

## ఓపిక, నిలకడ శక్తితో చేపట్టిన పనులు పూర్తి చేయాలి

## వీబీఐటీలో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్‌లో నితిన్ నబీ

## వర్చువల్‌గా పలు జిల్లాల కార్యాలయాలు ప్రారంభం

## తెలంగాణలో బిజెపి అధికారానికి ఎంతో దూరం లేదని వ్యాఖ్య

హైదరాబాద్,

జీవితం వంద మీటర్ల పరుగుపందెం కాదని.. మన ఓపికకు పరీక్ష అని భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ వీబీఐటీ క్యాంపస్‌లో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్‌లో ఆయన పాల్గొన్నారు. భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. రాజకీయాల్లో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారని ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. చిన్న వయసులోనే అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయాల్లోకి వచ్చాక నా భవిష్యత్తుపై గందరగోళంలో పడ్డాను. ఏ పని చేసినా నాదైన ముద్ర ఉండాలని గట్టిగా అనుకున్నాను. అప్పగించిన పనిని నిబద్ధతతో పూర్తి చేయడమే నా బలం. వేగంగా లక్ష్యాలు చేరాలనే ఆరాటంలో నేటి యువత ఉంది. ఏ పనినైనా ఓపిక, నిలకడ, శక్తితో చేసినప్పుడే ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదిలావుంటే రంగారెడ్డి జిల్లా రూరల్ భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని నితిన్ నబీన్ ఘనంగా ప్రారంభించారు. ఇదే సందర్భంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు వర్చువల్ విధానం ద్వారా మరో 9 జిల్లాల పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడుతూ.. నాటి నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కల్పించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు, అలాగే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. పార్లమెంట్‌లో నాడే తెలంగాణ వాణిని బలంగా వినిపించిన దివంగత నేత సుష్మా స్వరాజ్ సేవలను కూడా ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గతంలో దేశవ్యాప్తంగా బీజేపీ కేవలం రెండు లోక్‌సభ స్థానాలు గెలిచినప్పుడు.. అందులో ఒకటి తెలంగాణ నుంచేనని నితిన్ నబీన్ గుర్తుచేశారు. ఈ స్థాయికి చేరడానికి ఎంతో మంది పార్టీ కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. తెలంగాణకు లీడర్లు ఎంతో దూరం లేరని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి మూలలోనూ కమలం వికసించి, భగవాధ్వజం ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై బీజేపీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని, ప్రజావ్యతిరేక పద్ధతులను అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో ఆటంకాలు ఎదురైనా తీవ్రంగా సంఘర్షణ చేసి ఎలాగైతే విజయం సాధించామో, తెలంగాణలోనూ అదే పునరావృతం అవుతుందన్నారు. బెంగాల్‌లో పార్టీని గెలిపించిన సునీల్ బన్సల్ ఇక్కడే ఉన్నారని, తెలంగాణలో కూడా అంతకన్నా ఎక్కువ కష్టపడి పార్టీని గెలిపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షిస్తున్న 'వికసిత భారత్' లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలి అంటే తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నితిన్ నబీన్ స్పష్టం చేశారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉండే 'డబుల్ ఇంజన్ సర్కార్' వస్తేనే తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల అసలైన కలలు సాకారం కావాలన్నా, ఒక వికసిత తెలంగాణ నిర్మాణం జరగాలన్నా ప్రజలంతా బీజేపీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరగబోయే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు. కాగా, సాయంత్రం వేళ నితిన్ నబీన్ పార్టీకి చెందిన బీఎల్ఓలు, బూత్ కమిటీ అధ్యక్షులు , ముఖ్య కార్యకర్తలతో సమావేశమై రాబోయే ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు.



# నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 29:**

భారత ఎన్నికల సంఘం నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, నిర్దేశిత కార్యచరణ ప్రకారం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, వివరాల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పేర్లు, ఇంటిపేర్లు, మహిళల వివాహానంతర ఇంటిపేరు మార్పులు వంటి వ్యత్యాసాలను పరిశీలించి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ బూత్ స్థాయి అధికారుల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు అందుబాటులో ఉంచాలని, రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో తరచూ సమావేశాలు నిర్వహించి ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి శనివారం జిల్లా స్థాయిలో, ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు బిఎల్ఓ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎంఎస్ఎస్ వాలంటీర్లు, ఎంసిసి క్యాడెట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగించుకోవాలని, గిరిజన, సరిహద్దు ప్రాంతాలలో స్థానిక భాష తెలిసిన హెల్పింగ్ హ్యాండ్స్‌ను నియమించాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి అయిన స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అతికించాలని, ఫారాల పూరణ, సమర్పణపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రతి ఈఆర్ఓ, ఎఈఆర్ఓ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనులను పర్యవేక్షించి, ప్రతి ఎన్యూమరేషన్ ఫారంపై సంబంధిత ఓటరు సంతకం ఉండేలా బూత్ స్థాయి అధికారులు నిర్ధారించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విధుల సమయంలో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా గుర్తింపు కార్డు ధరించాలని, కొత్తగా నియమితులైన బూత్ స్థాయి అధికారులకు సంబంధిత ఈఆర్ఓలు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 3 శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని, ఎన్యూమరేషన్ ఫారాలు, బిఎల్ఓ కిట్లు, ప్రచార సామగ్రి పంపిణీ పూర్తి చేయబడి, ఇంటింటి సర్వే కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేతో ఒక్క చిన్నారినీ మిస్ కాకూడదు

**పల్స్ పోలియో రెండో రోజు కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**పోలియో చుక్కలు వేయని చిన్నారులకు స్వయంగా చుక్కలు వేసిన అధికారులు**

**మహబూబ్‌నగర్. జూన్ 29.అక్షర కలం :**



పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. పాత పాలమూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం రెండో రోజు నిర్వహించిన ఇంటింటి సర్వేను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. పోలియో దినోత్సవం రోజున చుక్కలు వేయించుకోని (శ ఎశీబంవం) ఇళ్లలోని 0--5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఎ. శ్రీనివాసులతో కలిసి స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఇంటిని క్షుణ్ణంగా సందర్శించి 0--5 సంవత్సరాల మధ్య వయస్సు గల చిన్నారులను గుర్తించి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎక్కడా ఒక్క చిన్నారి కూడా మిగలకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వలస కుటుంబాలు, తాత్కాలిక నివాసాల్లో ఉన్న పిల్లలను కూడా గుర్తించి టీకా అందించాలని ఆదేశించారు. పోలియో నిర్మూలనలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శైలజ, స్టేట్ కన్సల్టెంట్ డా. మొహమ్మద్ అబ్దుల్ వస్సే, డిప్యూటీ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. శశికాంత్, డా. పులి విద్య, డా. మమత, డీపీవో సీతారాం, ఎంపీహెచ్ఈఓ సుభాష్‌తో పాటు పాల్గొన్నారు.

# అభివృద్ధికి గణాంకాలే బలమైన పునాది

మహబూబ్‌నగర్ . జూన్ 29 .అక్షర కలం : అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించాలంటే ఖచ్చితమైన గణాంకాలే బలమైన ఆధారమని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ పేర్కొన్నారు. జాతీయ గణాంక పితామహుడు ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో జాతీయ గణాంక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్ చిత్రపటానికి రవీందర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఏడాది "పరిపాలన డేటా సామర్థ్యాన్ని వెలికితీయడం" అనే అంశంతో జాతీయ గణాంక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో గణాంక శాస్త్ర అభివృద్ధికి మహలనోబిస్ చేసిన సేవలు చారిత్రాత్మకమని కొనియాడారు.

దేశ ఆర్థిక ప్రణాళికల రూపకల్పన, నమూనా సర్వేలు, గణాంక వ్యవస్థ బలోపేతంలో మహలనోబిస్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, విధాన నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో ఖచ్చితమైన గణాంక సమాచారం అత్యంత కీలకమని రవీందర్ వివరించారు. విశ్వసనీయమైన డేటా ఆధారంగానే ప్రజల అవసరాలను గుర్తించి సమర్థవంతమైన పాలన అందించడం సాధ్యమవుతుందని అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ గణాంక శాస్త్ర అభివృద్ధికి డా. పి.సి. మహలనోబిస్ చేసిన సేవలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో గణాంక అధికారుల పాత్ర అత్యంత కీలకమని, నాణ్యమైన డేటా సేకరణ ద్వారా ప్రభుత్వానికి సరైన సమాచారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో గణాంక అధికారి నర్సింహులు, డిప్యూటీ గణాంక అధికారి రాజేష్, సహాయ గణాంక అధికారులు, గణాంక సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు పాల్గొని మహలనోబిస్ సేవలను అవగాహన కల్పిస్తూ అభివృద్ధిలో డేటా ఆధారిత విధానాల అవసరాన్ని వివరించారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 29:**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన రామటెంకి రాజమల్లు తన తండ్రి నుంచి ఆధీనంలో ఉన్న ఇల్లు, పెరడును కొంతమంది అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంత వాసులు గుడిపేటలోని కేంద్రీయ విద్యాలయంకు వెళ్లే ఆర్టిసి బస్సు సేవలను రామకృష్ణాపూర్ వరకు పొడిగింపు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన గొర్రె శ్రీనివాస్ తనకు లొంగిపోయిన మావోయిస్టుల కోటాలో కేటాయించిన స్థలం కబ్జాకు గురైనందున తగు చర్యలు తీసుకొని భూమిని తిరిగి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పంగిడిసోమారం గ్రామానికి చెందిన బోయిని లచ్చయ్య తన భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన కాదం బీరయ్య తమ గ్రామంలోని కురుమ గూడెంలో మురుగు కాలువలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన ఉప్పరి ఆశ్రిత తనకు సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని వల్లభాయినగర్ కు చెందిన వెల్దండి మల్లేశ్వరి తన భర్త మరణించినందున ఆయన పేరిట ఉన్న పింఛన్ తన పేరిట మార్చి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 48 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్దారాం రిజర్వాయర్ భూములు కోల్పోతున్న రైతులు

**ఎకరాకు 40లక్షల నష్టపరిహారం చెల్లించాలని,**

**బుద్దారాం రిజర్వాయర్ ముంపు బాధితుల రాస్తారోకో.**

**నష్టపరిహారం పెంచాలని డిమాండ్.**

**గత ప్రభుత్వంలో నిర్మించుకున్న**

**డబల్ బెడ్ రూం ఇళ్లకు బిల్లులు చెల్లించాలని డిమాండ్.**

**వనపర్తి జూన్ 29 ప్రతినిధి అక్షర కలం వై రమేష్**



గోపాల్ పేట మండలం బుద్దారం పెద్ద చెరువు రిజర్వాయర్ నీటి ముంపు రైతులు భూములు కోల్పోతున్న మాకు నష్టపరిహారం పెంచాలని దాదాపు 2గంటలపాటు వాహనాలు నిలిపివేసి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ రిజర్వాయర్ లో మునిగిపోయిన శిఖం భూములకు మొదటి విడతగా రైతులకు గతములో 12లక్షల 40వేల రూపాయలు ఎకరాకు చెల్లించారని ఇట్టి భూములు ఎప్పుడూ నీటి మునకలో ఉంటాయని అన్నారు. రెండవ విడతలో దాదాపు 110ఎకరాల సారవంతమైన భూమి మునకకు గుర్రవుతున్నది అని ఈ భూములు రెండు పంటలు పండేవిగా అందులో వ్యవసాయ బావులు,బోర్లు వ్యవసాయయోగ్యంగా ఉన్నాయని ఇట్టి భూములకు కూడా ఎకరాకు 12లక్షల 40వేలు చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతుందని దీన్ని రైతులంతా మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. వ్యవసాయయోగ్యమైన భూములు కోల్పోతున్న రైతులు ఎకరాకు 40లక్షల నష్టపరిహారం చెల్లించాలని. ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, స్వయం ఉపాధి కోసం 10లక్షల ఋణ సౌకర్యం అందించాలని డిమాండ్ చేస్తున్నారని సర్పంచ్ శేఖర్ గౌడ్ అన్నారు. నిర్మించుకున్న డబల్ బెడ్ రూమ్ లకు బిల్లులు చెల్లించాలి. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాములో సొంతంగా 40 డబల్ బెడ్ రూమ్స్ నిర్మాణం కోసం అనుమతి ఇచ్చిందని ఇళ్లను నిర్మించుకొని మూడేండ్లు అవుతున్న నేటికి బిల్లులు చెల్లించడం లేదని వెంటనే బిల్లులు చెల్లించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. చిన్నారెడ్డి, తహసీల్దార్ హామీతో రాస్తారోకో విరమణ. రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించిన రైతులకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తహసీల్దార్ తో కలసి ముంపు రైతులకు పరిహారం పెంచేందుకు ప్రభుత్వంతో మాట్లాడుతామని అదేవిధంగా నిర్మించుకున్న 40డబల్ బెడ్ రూమ్స్ కు వెంటనే బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ రాస్తారోకో లో సర్పంచ్ శేఖర్ గౌడ్,ఉప సర్పంచ్ శివాజీ,కావలి.కృష్ణయ్య,శేఖం ,నాగేంద్రం,లక్ష్మయ్య,పెద్ద వెంకటేష్ మాజీ ప్రజాప్రతి నిధులు,రైతులు పాల్గొన్నారు.

# రెండు గంటల మీటింగ్... గంటన్నర ఫైటింగ్..!

**అభివృద్ధి పక్కనపాయె.. అరుపులే మిగిలాయె**

**నల్గొండ మున్సిపల్ కౌన్సిల్‌లో కార్పొరేటర్ల రచ్చ**

**డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ల మధ్య 'నువ్వెంత అంటే నువ్వెంత' అనేలా మాటల యుద్ధం**

**అభివృద్ధి పనులపై ప్రతిపక్షాల నిలదీత.. గంటన్నర పాటు విమర్శల పర్వం**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**




నగర ప్రజల సమస్యలను పరిష్కరించడం, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా అభివృద్ధి పథకాలకు నిధులు కేటాయించడమే లక్ష్యంగా జరగాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం కాస్తా కాకరేపింది. సుమారు రెండు గంటల పాటు సాగిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గ సమావేశంలో, దాదాపు గంటన్నర సమయం కార్పొరేటర్ల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు, వ్యక్తిగత దూషణలకే సరిపోయింది. డివిజన్ కార్పొరేటర్లు "నువ్వెంత అంటే.. నువ్వెంత" అంటూ ఒకరిపైకొకరు దూసుకెళ్లడంతో కౌన్సిల్ హాల్ ఒక్కసారిగా యుద్ధ వాతావరణాన్ని తలపించింది.

**-జరిగింది ఇదే..**

సమావేశం ప్రారంభం కాగానే మున్సిపల్ అధికారులు ముందుగా ఎజెండా తీర్మానాలను చదివి వినిపించారు. అనంతరం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో తాగునీటి సమస్య రాకుండా ఉండాలంటే నీటిని పొదుపుగా వాడుకోవాలని, దీనిపై కార్పొరేటర్లు తమ తమ డివిజన్లలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. దీనికి మద్దతుగా కార్పొరేటర్ బొజ్జ శంకర్ మాట్లాడుతూ.. నగరం లో నీటి వృధాను అరికట్టేందుకు అవసరమైతే నల్లాలకు మీటర్లు పెట్టాలని, దానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.

**ఐదు నెలలుగా నయాపైసా లేదు... ( దొడ్డి రమేష్)**

బీఆర్ఎస్ కార్పొరేటర్ దొడ్డి రమేష్ మాట్లాడుతూ.. కొత్త పాలకవర్గం వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా అభివృద్ధి కోసం అర్ధ రూపాయి కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చర్లపల్లిలో సర్వీస్ రోడ్డు అధ్వాన్నంగా ఉండటం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని గతంలో సభ దృష్టికి తెచ్చినా కనీసం పరిశీలించిన దాఖలాలు లేవని నిలదీశారు.



**-ఫ్లెక్సీల ప్రదర్శన..**

సమావేశంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. రెండో డివిజన్ కార్పొరేటర్ పెరికె యాదయ్య తన డివిజన్ లోని సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చేందుకు, సమస్యలతో కూడిన ఫ్లెక్సీలను మీటింగ్ హాల్లో ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతుండగా ఒకరిద్దరు అధికార పార్టీ కార్పొరేటర్లు ఆయనపైకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు.?దీనిని బీఆర్ఎస్ కార్పొరేటర్ దొడ్డి రమేష్ తప్పుబడుతూ.. మేయర్ అనుమతితో సమస్యలు వివరిస్తుంటే అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ క్రమంలో ఒక కాంగ్రెస్ కార్పొరేటర్ పరుష పదజాలంతో రమేష్‌ను దూషించడంతో ఒక్కసారిగా ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. నీ సంగతి ఏంటో చూస్తా.. 'నువ్వెంత అంటే నువ్వెంత' అంటూ కార్పొరేటర్లు బాహాబాహీకి దిగే పరిస్థితి రావడంతో.. తోటి కార్పొరేటర్లు, పోలీసులు జోక్యం చేసుకుని సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

**జవాబుదారితనం ఎక్కడ.**

కార్పొరేటర్ మారగోని భవాని గణేష్ మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో జవాబుదారితనం పెరగాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆమోదించిన పనుల పురోగతిని వచ్చే సమావేశంలోగా అధికారులు స్పష్టంగా వివరించాలన్నారు. ముషంపల్లి రోడ్డులో వీధిదీపాలు, రోడ్డు సరిగా లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మరో కార్పొరేటర్ యామ కవిత మాట్లాడుతూ అర్హులైన పెన్షన్ దారుల దరఖాస్తుల వ్యవహారంపై ఆమె అధికారులను సీరియస్ గా నిలదీశారు. "దరఖాస్తులు స్వీకరించి చాలా రోజులైంది, ఇప్పుడు ఆ ఫైళు ఎక్కడున్నాయి? బాధ్యులెవరు? ఒకవేళ ప్రభుత్వం ఇప్పుడే పెన్షన్లు ఇస్తామని ప్రకటిస్తే ఎవరిని ఎంపిక చేశారో మాకెలా తెలుస్తుంది?" అని ప్రశ్నించారు.

**-పార్టీలకతీతంగా నగర అభివృద్ధి... ( మేయర్ బుర్రి చైతన్య)**

ఈ గందరగోళం అనంతరం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తాము రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. నగర ప్రగతి కోసం ఇప్పటికే జిల్లా మంత్రితో మాట్లాడామని, ఆయన కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. పాలకవర్గం మొత్తం నగర సంక్షేమం కోసం పని చేయాలే తప్ప, ఒకటి రెండు వార్డులకే పరిమితం కాకూడదని హితవు పలికారు.

**-కమిషనర్‌కు ఘన వీడ్కోలు..**

నేడు పదవీ విరమణ పొందనున్న మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్రకు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, వివిధ వార్డుల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రజల్లో ప్రశ్నించే తత్వం చచ్చిపోయిందా ?

దృశ్యం సినిమాలో హీరో ఓ వ్యక్తిని చంపి మాయం చేస్తాడు. పోలీస్ అధికారి కొడుకైన అతడి ఆచూకీ కోసం పోలీసులు ఎంతగా ప్రయత్నించినా పట్టుకోలేక పోతారు. శవాన్నా మాయం చేసినా గుర్తించలేక పోతారు. ఆధారాలు లేకుండా చంపేసి, పోలీస్ స్టేషన్‌లోనే పాతిపెట్టినా కనిపెట్టలేక పోతారు. ఇప్పుడు అచ్చంగా ఇలాంటి కథే ఒకటి విజయవాడలో చోటుచేసుకుంది. సాయికృష్ణ కస్టోడియల్ డెత్ జరిగి దాదాపు నెలదాటినా ఆచూకీ కనిపెట్టడం లేదు. ఎందుకంటే మాయమైన వ్యక్తిపై రౌడీషీట్ ఉంది. అందులోనూ ఓ సామాన్యుడు. ఘనత వహించిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాధించిన విజయమిది. జగన్ హయాంలోనూ ఓ డాక్టర్‌ను పిచ్చోడిని చేసి చంపారు. పిల్లలు మాయం అయ్యారు. పట్టించుకోలేదు. ఇకపోతే సాయికృష్ణ ఏమయ్యాడో అన్న సందర్భంలోనే తునిలో జ్ఞానేశ్వరి అనే ఓ చిన్నారి కూడా మాయం అయ్యింది. ఇప్పటికీ ఆమె ఆచూకీ కనుక్కోలేక పోయారు. నిజంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రజలు స్పందించడం లేదు. మనుషులు చస్తున్నా, మాయం అవుతున్నా సమాజాం ఎందుకో నిస్తేజంగా మారిపోయింది. హక్కుల గురించి మాట్లాడే నేతల నోళ్లు మూతపడ్డాయి. ఆందోళన చేసేవారు కనిపించడం లేదు. ఎర్రజెండాల వాళ్లకు ఏమయ్యిందో కనిపించడం లేదు. పౌరహక్కల కోసం అంటూ మాట్లాడే వారు మాయం అయ్యారు. అన్యాయాలు జరుగుతున్నా ప్రజలు ప్రశ్నించే శక్తని కోల్పోయారు.

ఈ మధ్యే పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ వారు కూడా ఎక్కడా కిమ్మనడం లేదు. కొందరు ఆ మధ్య హైదరాబాద్ లో తామంతా కాక్రోచ్ అంటూ బయలుదేరారు. విజయవాడలో కస్టోడియల్ డెత్‌కు గురయ్యాడంటూ సిట్ చెప్పినా సాయికృష్ణణ వ్యవహారం గురంచి ఒక్కరు కూడా మాట్లాడడం లేదు. రాజకీయ లబ్ది కోసం వైకాపా నేతలు మాట్లాడినా అది ప ఎద్దగా ప్రభావం చూపడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సాయకృష్ణ అనే వ్యక్తి ఇప్పటికీ కనిపించడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిని కొట్టి చంపేశారు. చంపితే శవాన్ని ఇవ్వాలి. కానీ శవాన్ని ఇవ్వలేదు. మాయం చేశారు. కాల్చేశారా పాతరేశారా లేక కృష్ణానదిలో ఉన్న మొసళ్లకు ఆహారంగా వేశారా అన్ని తెలియదు. సిట్ మాత్రం కస్టోడియల్ డెత్ అంటూ కోర్టుకు నివేదించింది. అయితే మరి శవం ఏమయ్యిందనేదే ప్రశ్న. వియజవాడలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సాయికృష్ణ మిస్సింగ్ కేసులో, తన కుమారుడు సాయి కృష్ణ చనిపోయాడని ధృవీకరిస్తూ సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 19న అతని తల్లి విజయలక్ష్మి సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పట్టుకెళ్లినట్లు గుర్తించిన ఆమె సాయి కృష్ణ ఎక్కడున్నాడనే ప్రశ్నలకు తెరదించుతూ అతను చనిపోయడని తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో ధృవీకరించినట్టు తెలస్తోంది. సిఐ నాగరాజు తన కుమారుడిని తన కళ్ళెదుటే కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెల మొదటి వారంలో సాయికృష్ణను పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్‌తో కృష్ణలంక, మాచవరం పోలీసు స్టేషన్లో తీసుకొని వచ్చారని.. కృష్ణలంక స్టేషన్‌కు తెచ్చాకా సిఐ నాగరాజు తన కోడుకుని చంపేస్తాం దండ రెడీ చేసుకో అన్నారని ఆమె చెప్పుకొచ్చింది. అయితే సిఐ నాగరాజు



సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచలేదని.. సాయి కృష్ణను అక్రమంగా నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసి తీవ్రంగా కొట్టారని ఆమె ఆరోపించింది. సిఐ నాగరాజు కొట్టిన దెబ్బలకు సాయి కృష్ణ చనిపోయాడని.. లాకప్ లో సాయి కృష్ణను కొట్టినప్పుడు అరుపులు కేకలు తాను విన్నానని ఆమె చెప్పుకొచ్చింది. తన కొడుకుని తనతో పంపమని అడిగితే.. తనపై సీఐ నాగరాజు గట్టిగా అరిచాడని ఆమె ఆరోపించింది. దీంతో ఏం చేయాలో తోచక తన చెల్లెలు ద్వారా హై కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ ఫైల్ చేశామని.. సాయి కృష్ణ చనిపోయాడనే విషయం ఇబ్బందవుతుందని తన కుమారుడు శవాన్ని నామరూపాలు లేకుండా తగలబెట్టారని కూడా విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. సాయి కృష్ణను చంపి ఆధారాలు లేకుండా చేసిన సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేసింది. విజయలక్ష్మీ ఫిర్యాదు ఆధారంగా సిఐ నాగరాజుపై అక్రమంగా నిర్బంధించడం, ఆధారాలు ధ్వంసం చేయడం,హత్య చేసిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు సాయికృష్ణ కస్టోడియల్ డెత్ చెందాడంటూ కోర్టుకు నివేదించారు. ఈ కేసు ప్రత్యేక విచారణ బృందం అధికారులు, నిందితుడైన సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్టును విజయవాడ రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించారు. చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, పోలీస్ స్టేషన్‌లోనే దారుణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, ఆపై ఆధారాలు దొరకకుండా శవాన్ని తగలబెట్టి మాయం చేయడం వంటి విషయాలను సిట్ నిర్ధారించింది. పోలీసుల థర్డ్ డిగ్రీ వల్లే సాయికృష్ణ చనిపోయాడని, ఆ తరువాత మృతదేహాన్ని సీఐ నాగరాజు వేరే చోటుకు తరలించి దహనం చేశారని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. డిజిటల్ సాక్ష్యాలను సైతం మాయం చేయడంతో పాటు విచారణలోనూ సహకరించలేదని సిట్ కోర్టుకు తెలిపింది. నిజంగా ఇంత జరిగినా సిఎం చంద్రాబు పెద్దగా స్పందించలేదు. సిట్ వేసి మిన్నకున్నారు. ఓ మహిళ హోంమంత్రిగా ఉన్నా ఓ తల్లికి న్యాయం జరగలేదు. సాయికృష్ణ రౌడీషీటర్ అయితే, కేసులు పెట్టి బొక్కలో తోయాలి. కానీ ఉగ్రవాదిని చంపినట్లు చంపేశారు. తగులబెట్టేశారు. ఆధారాలు మాయం చేశారు. ఇంత జరుగుతున్నా, పోరాటాల గడ్డ బెజవాడ కిమ్మనడం లేదు. ఎర్రజెండా పార్టీల నోళ్లు మూతలు పడ్డాయి. దీనిని ఓ కేసుగా పెద్దగా ఎవ్వరూ పరిగణించడం లేదని తేలింది. దీంతో ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నరో కూటమి పెద్దలు చెప్పాలి. ఓ వ్యక్తి కస్టోడియల్ డెత్ ఇప్పుడు సామాన్య వార్తగా మారడం విషాదం.

# సమర్ధవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ.....

- పర్యావరణ పరిరక్షణకు, పరిశుభ్రతకు ఇది అత్యంత ముఖ్యం.....

- జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్

నియమాలు-2026ను సమర్ధవంతంగా అమలు చేయాలి.....

- సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వ్యర్థాలు నిలువ చేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు ప్రారంభించిన.....- జిల్లా కలెక్టర్



ప్రతిమాసింగ్.....

మెదక్ / కొల్చారం జూన్29(అక్షర కలం):-

సమర్ధవంతంగా ఘన వ్యర్థాల నిర్వహణ అమలు చేసేందుకు అధికారులతో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026 కలెక్టరేట్ కార్యాలయం నుంచి ప్రారంభమైంది సోమవారం కలెక్టరేట్లో వ్యర్థాలు నిలువ చేసేందుకు డబ్బలను ఏర్పాటు చేశారు. కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పరిశుభ్రతకు ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమం పై ప్రజల్లో చైతన్యపరిచి సత్ఫలితాల దిశగా ముందుకు పోవాలన్నారు. వ్యర్థాలను తడి చెత్తను గ్రీన్ డబ్బాలో, పొడి చెత్తను బ్లూ డబ్బాలో, సానిటరీ చెత్తను రెడ్ డబ్బాలో, హానికరమైన చెత్తను బ్లాక్ డబ్బాలలో విడదీసి, వేరువేరుగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఇంటింటి చెత్త సేకరణ, రవాణా, ప్రాసెసింగ్ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, చెత్తను కాల్చివేయడాన్ని పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల పరిధిలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణతో సమస్యను పరిష్కరించాలన్నారు. అపార్ట్మెంట్లు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాళ్లను బల్ వేస్ జనరేటరుగా గురించి, నిబంధనల ప్రకారం ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించకుంటే కఠిన చర్యలు.

ప్రజావాణికి 29 ఫిర్యాదులు.

ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించాలి.

అధికారులు విద్యాలయాలు, వసతి గృహాలను సందర్శించాలి.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించకుండా అలసత్వం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ వారం మొత్తం 29 ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు. మండల స్థాయిలోనూ వచ్చిన ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజావాణి పోర్టల్ లో ప్రజల నుంచి వచ్చిన ఆర్జీల వివరాలను అప్లోడ్ చేస్తుండడంతో రాష్ట్రస్థాయిలోనూ ఉన్నతాధికారులు వీటిని పర్యవేక్షిస్తుంటారని పేర్కొన్నారు. వివిధ శాఖల్లో పెద్ద ఎత్తున ఆర్జీలు పెండింగ్ లో ఉంచడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి బుధవారం వివిధ శాఖల అధికారులు తమ సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించి ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. వచ్చే సోమవారంలోగా పెండింగ్ లో ఉన్న ఆర్జీలను పరిష్కరించాలని, అలసత్వం చూపే అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రజావాణి పోర్టల్ లో లాగిన్ అయి తమకు సంబంధించిన ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో ఎన్యూమరేషన్ ఫరాల పంపిణి ప్రక్రియ బూత్ లెవెల్ అధికారుల పని తీరును మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. విద్యాలయాలు, వసతిగృహాలను సంబంధిత అధికారులు తరచు సందర్శిస్తూ, అక్కడి కార్యకలాపాలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను కూడా పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో మూడు చొప్పున ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తున్నామని, అక్కడి సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు మరమ్మత్తుల పనులు కూడా జరుగుతున్నాయని సంబంధిత అధికారులు సకాలంలో పనులు పూర్తయ్యేలా పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్య, రాత పుస్తకాలు అందజేయడం జరిగిందని సాధ్యమైనంత తొందరగా యూనిఫామ్స్ కూడా ఇచ్చేలా స్టిచ్చింగ్ వేగవంతం చేయించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా పేరు నమోదు.

తహసిల్దారులు తమ విధులను నిబద్ధతతో నిర్వహించాలి.

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా వారి పేరు ఉంటుందని ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. పై హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో కలిసి వీసీలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు.ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఎన్నుమరేషన్ ఫామ్స్ ను బీఎల్‌వోలే స్వయంగా అందజేయాలని స్పష్టం చేశారు. ఇతర వ్యక్తులకు బాధ్యతలు అప్పగించడం, వారి ద్వారా సర్వే చేయించడం తీవ్ర నిర్లక్ష్యంగా పరిగణిస్తామని, అటువంటి ఘటనలపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సూపర్‌వైజర్లు క్రమం తప్పకుండా తమ పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ బీఎల్‌వోల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. ఓటర్లకు సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన 1950 ఓటర్ హెల్ప్‌లైన్, కలెక్టరేట్, ఈఆర్వో కార్యాలయాల్లోని హెల్ప్‌డెస్క్‌ల వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదురైతే ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బీఎల్‌వోలు విధుల నిర్వహణలో ఎన్నికల సంఘం అందజేసిన టీ-షర్ట్, క్యాప్, ఐడీ కార్డు, బ్యాగ్ తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు. దీంతో ప్రజలు అధికారులను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలతో మర్యాదగా, సహనంతో వ్యవహరించాలని బీఎల్‌వోలకు సూచించారు.ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, ఓటరు అవగాహన కార్యక్రమాలు, అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలు, ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా సీఈఓ సూచించారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు ఎంతో ప్రాధాన్యత ఉన్నందున ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ప్రతి బుధవారం బిఎల్ఎలతో బిఎల్ఓలు సమావేశాలు నిర్వహించుకుని సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో జిల్లా వెనుకబడిందని, ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలో వేగవంతం కావాలని ఆదేశించారు. తహసీల్దార్ లు తమ మండలాల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని, చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించకపోవడంతో ప్రజలు కలెక్టరేట్ కు రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ స్కీమ్ ను అర్హులైన కుటుంబాలు సద్వినియోగం చేసుకునేలా సహకరించాలన్నారు. పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా తరచూ రేషన్ దుకాణాలను పర్యవేక్షించాలన్నారు. టాస్క్ ఫోర్స్ సభ్యులతో కలిసి ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాలపై నిఘా ఉంచాలన్నారు. గ్రామాల రీసర్వే కు అవసరమైన లైసెన్స్ సర్వేయర్లను గుర్తించి ముందుకెళ్లాలన్నారు. ఆయా మండలాల డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారుచేసి అందజేయాల్సిందిగా పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే తహసీల్దారులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, ఆయా మండలాల తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ పోరాట కేంద్ర నికి మొహరించిన రెవెన్యూ మున్సిపల్ పోలీస్ అధికారులు సిబ్బంది

సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాట పేదల ఆందోళన

సిపిఐ మద్దతుతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి

అక్షర కలం/ మహబూబాబాద్ :






నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అనంతరం మోడల్ స్కూల్ వద్ద 163 సర్వేనెంబర్ లో సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలు చేస్తున్న భూ పోరాట కేంద్రం వద్ద నేడు పెద్ద ఎత్తున రెవెన్యూ మున్సిపాలిటీ మరియు పోలీస్ అధికారులు సిబ్బంది మోహరించారు ఈ సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలు ఆందోళన చేశారు అధికారులు మా పేదల గుడిసెల జోలికి రావొద్దు అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆందోళనలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ పేదలు వేసిన గుడిసెలు కూల్చదని డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంలో వందలాదిమంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని గత ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని మోసం చేసిందని కిరాయిలు కట్టలేక సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో భూ పోరాటం చేసుకొని గుడిసెలు వేసుకున్న మాకు అన్యాయం చేయొద్దని అన్నారు అక్కడికి వచ్చిన రెవెన్యూ మున్సిపల్ పోలీస్ అధికారులను అభ్యర్థించారు ముఖ్యంగా జిల్లా కేంద్రంలో వందలాది ఎకరాలు భూ బకాసురులు రియల్ ఎస్టేట్ దారులు ఆక్రమించుకుంటున్న అధికారులు పట్టించుకోవడంలేదని అవి వారికి కనపడతలేవా అని పేదలు వేసుకున్న గుడిసెలు మాత్రమే అధికారులకు కనబడుతున్నాయని విజయసారథి అన్నారు ముఖ్యంగా సిపిఐ మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద గుడిసె వాసులకు అండగా నిలవాలన్నారు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది సిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటం నిర్వహించి గుడిసెలు వేసుకొని ఉంటున్నారని వారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడిసెలు వేసుకున్న వారందరికీ ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఇంటి అద్దెలు కట్టలేక సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం ద్వారా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ఎంపీ అండగా ఉండి పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మరియు సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ 18 వ వార్డు కౌన్సిలర్ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ పట్టణ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న జిల్లా కార్యవర్గ సభ్యురాలు మామిళ్ల సాంబలక్ష్మి మండల కార్యదర్శి తండ సందీప్ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెలుగు శ్రావణ్ మేక వీరన్నఎండి ఫాతిమా భానోత్ లింగ్య నాయక్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి కూరాకుల పాల్ మరియుగుడిసె వాసులు పాల్గొన్నారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట







# శతకంతో చెలరేగిన సాయి సుదర్శన్

శ్రీలంక-ఏతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత్-ఏ ఓపెనర్ సాయి సుదర్శన్(175 బంతుల్లో 19 ఫోర్లతో 132) శతకంతో చెలరేగాడు. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవర్లల్లో 4 వికెట్లకు 333 పరుగులు చేసింది.సాయి సుదర్శన్‌తో పాటు కెప్టెన్ ధ్రువ్ జురెల్(138 బంతుల్లో 5 ఫోర్లతో 68 బ్యాటింగ్), తెలుగు తేజం షేక్ రషీద్(92 బంతుల్లో 4 ఫోర్లతో 53) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. శ్రీలంక-ఏ బౌలర్లలో సుదీర రెండు వికెట్లు తీయగా.. చామిక గుణశేఖర, రావిందు ఫెర్నాండో తలో వికెట్ తీసారు.గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, ఆయుష్ పాండే(25) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 82 పరుగులు జోడించారు.


# సుదీర్ఘ విరామం తర్వాత మైదానంలోకి నెయ్‌మర్

**స్కాట్లాండ్‌పై 3-0 తేడాతో బ్రెజిల్ ఘనవిజయం**

2026 ఫిఫా ప్రపంచకప్‌లో ఫుట్‌బాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. బ్రెజిల్ దిగ్గజ ఆటగాడు నెయ్‌మర్ జూనియర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. 2026 ఫిఫా ప్రపంచకప్‌లో భాగంగా స్కాట్లాండ్‌తో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో నెయ్‌మర్ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై 3-0 తేడాతో బ్రెజిల్ ఘనవిజయం సాధించి, టోర్నీలో నాకౌట్ దశకు దూసుకెళ్లింది. నెయ్‌మర్ 2023 అక్టోబర్ తర్వాత బ్రెజిల్ తరఫున మళ్లీ ఇప్పుడే మైదానంలోకి వచ్చాడు. ఆ సమయంలో ఉరుగ్వేతో జరిగిన ప్రపంచకప్ క్వాలిఫైయర్ మ్యాచ్‌లో అతనికి మోకాలికి తీవ్రమైన గాయం అయింది. ఆ తర్వాత ఇటీవలే పిక్క గాయం కూడా వేధించింది. దీంతో అతను దాదాపు రెండేళ్లపాటు ఆటకు పూర్తిగా దూరమయ్యాడు. ఇటీవల ఫిట్‌నెస్ సాధించిన నెయ్‌మార్ స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో 76వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మథ్యూస్ కున్హా స్థానంలో మైదానంలోకి అడుగుపెట్టాడు. ఆ సమయంలో అభిమానుల కరతాళ ధ్వనులు ఈ మ్యాచ్‌కే హైలైట్. ఈ మ్యాచ్‌లో ఆడటం ద్వారా నెయ్‌మర్ తన అంతర్జాతీయ కెరీర్‌లో ఒక మైలురాయిని అందుకున్నాడు. ఇది అతనికి నాలుగో ఫిఫా ప్రపంచకప్ టోర్నమెంట్. అంతకుముందు అతను 2014, 2018, 2022 ప్రపంచకప్ ఎడిషన్లలో ఆడాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే, స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్రెజిల్ మొదటి నుంచీ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బ్రెజిల్ స్టార్ ప్లేయర్ వినీషియస్ జూనియర్ ఫస్ట్ హాఫ్‌లోనే రెండు సూపర్ గోల్స్‌తో మెరిశాడు. మ్యాచ్ ప్రారంభమైన 7వ నిమిషంలోనే జట్టుకు తొలి గోల్ అందించాడు. హాఫ్-టైమ్‌కు కొద్ది నిమిషాల ముందు హెడర్ ద్వారా రెండో గోల్ చేసి బ్రెజిల్‌ను 2-0తో ఆధిక్యంలో నిలిపాడు. ఆ తర్వాత సెకండ్ హాఫ్‌లో మథ్యూస్ కున్హా మూడో గోల్ సాధించడంతో బ్రెజిల్ 3-0తో విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ రెండు గోల్స్‌తో వినీషియస్ రికార్డును సొంతం చేసుకున్నాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# నా బాడీ నా ఇష్టం అంటే..వాడి కళ్లు వాడి ఇష్టం

ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ సునీత ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మహిళల వస్త్రధారణ, సినిమా సామాజిక బాధ్యత, మరియు సమాజంలో స్వేచ్ఛ అనే అంశాలపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చకు దారితీశాయి. సమాజంలో జరిగే విషయాలనే సినిమాలో చూపిస్తున్నామని మేకర్స్ చెప్పే సమాధానాన్ని సునీత తప్పుబట్టారు. కమర్షియల్ సినిమా అయినా, ఎలాంటి సినిమా అయినా సమాజం పట్ల కొంత బాధ్యత కలిగి ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే సమాజంలో సినిమాని తిడితే, సినిమాలో సమాజాన్ని తిడుతున్నారు, సమాజం అలా ఉంది కాబట్టే తాము ఇలా సినిమా తీశామని మేకర్స్ చెబుతున్నారని సునీత పేర్కొన్నారు. ఇక ఇటీవల కాలంలో బాగా వినిపిస్తున్న మై బాడీ మై రైట్ అనే స్లోగన్‌పై సునీత ప్రాక్టికల్ కోణంలో మాట్లాడారు. అమ్మాయిలు నా బాడీ నా ఇష్టం అని తమకు నచ్చిన బట్టలు వేసుకున్నప్పుడు, అవతలి వ్యక్తి చూసే చూపును కూడా వాడి కళ్ళు వాడి ఇష్టం అనాల్సి వస్తుందని, ఇందులో ఎవరినీ తప్పు పట్టలేమని అన్నారు. ఎవరి ఇష్టం వారిదని ఆమె స్పష్టం చేశారు. అయితే బట్టల పరిధిని పెంచుకోవడాన్ని లేదా తగ్గించుకోవడాన్ని తన దృష్టిలో అసలైన స్వేచ్ఛ అనరని సునీత తెలిపారు. చుట్టూ ఉన్న పరిసరాలు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయో చూసుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. కేవలం బట్టలు లేదా సిగరెట్లు తాగడం ఈక్వాలిటీ కాదని, సమాజంలో లేదా ఒక ఇంట్లో ఒక మహిళ తన అభిప్రాయాన్ని చెప్తే, దానికి పురుషులు ఎంతవరకు విలువ ఇస్తున్నారు అనే దానిపై పోరాడాలని సునీత అభిప్రాయపడ్డారు. పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై కూడా సునీత పరోక్షంగా ప్రస్తావిస్తూ ఎవరి ఒపీనియన్ వాళ్లది. ఎస్ చెప్పాలన్నా, నో చెప్పాలన్నా మన ఇష్టమే. కేవలం సినిమా ఇండస్ట్రీలోనే కాదు, నేను జనరల్ గా సొసైటీలో ఉన్న అమ్మాయిల గురించి కూడా మాట్లాడుతున్నాను. ఇక్కడ ఒక గీత గీయాలంటే, ఫుల్ స్టాప్ పెట్టాలంటే బలవంతం ఏమీ లేదు అని సునీత తెలిపారు.



# - కలెక్షన్లు రాబడుతున్న మా ఇంటి బంగారం

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ దగ్గర మంచి ప్రదర్శన కనబరుస్తుంది. విడుదలైన తొలి వారంలోనే ఈ చిత్రం అద్భుతమైన వసూళ్లను నమోదు చేస్తూ సమంత కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, థ్రిల్లింగ్ అంశాల కలయికతో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'మా ఇంటి బంగారం' చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఆరు రోజుల్లో రూ.55.71 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. భారతదేశంలో రూ.33.20 కోట్ల నెట్ కలెక్షన్లు నమోదు చేయగా, దేశీయ గ్రాస్ వసూళ్లు రూ.38.36 కోట్లకు చేరుకున్నాయి. విడుదలైన ఆరో రోజున కూడా సినిమా మంచి వసూళ్లు సాధించడంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్ర జోరు కొనసాగుతోంది. విదేశీ మార్కెట్లలో కూడా ఈ సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటివరకు ఓవర్సీస్‌లో ఈ చిత్రం రూ.17.35 కోట్ల గ్రాస్ కలెక్షన్లు నమోదు చేసినట్లు ట్రేడ్ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఆరో రోజున ఒక్క రోజులోనే విదేశీ మార్కెట్ల నుంచి రూ.కోటికి పైగా వసూళ్లు రావడం విశేషం. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూకే మార్కెట్లలో సినిమాకు మంచి స్పందన లభిస్తున్నట్లు తెలుస్తోంది. చాలా కాలం తర్వాత సమంత ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సినిమా యాక్షన్, ఫ్యామిలీ, థ్రిల్లర్ అంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సినిమాలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, శ్రీముఖి, శ్రీలక్ష్మి, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజుషా తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# ధర్మన్‌లో రజనీ డాక్టర్ అవతారం

అగ్ర కథానాయకుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ తన 173వ సినిమాతో మరోసారి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 'ధర్మన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తలైవా 'ది డెడ్లీ డాక్టర్' అవతారంలో కనిపించనున్నారు. న్యాయాన్ని గెలిపించే ఓ వైద్యుడిగా రజనీకాంత్ పాత్ర చాలా వైవిధ్యంగా, పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు తెలుస్తోంది. 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా, ఉలగనాయగన్ కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రజనీ, కమల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత సినిమా రావడం విశేషం. ఈ చిత్రంలో సిమ్రన్, రాశీ ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా చిత్రబృందం 'ది ఓజీ స్వాగ్' అనే క్యాప్షన్‌తో టైటిల్ పోస్టర్ మేకింగ్ వీడియోను విడుదల చేసింది.




# రోడ్లు అభివృద్ధికి సూచిక

## వాటి తోనే రాష్ట్ర రూపురేఖలు మారతాయి మంత్రి కోమటిరెడ్డి



**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రోడ్ల అభివృద్ధితోనే పట్టణ, గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా పురోగమిస్తాయని, పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు పెద్దపీట వేస్తూ ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని విమర్శిస్తూ, తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఊహించని రీతిలో నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి తెలిపారు.? రెండు సంవత్సరాల్లోనే రూ. 7,110 కోట్ల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి సీఆర్ఐ కింద జంక్షన్లు, సీసీ రోడ్ల కోసం రూ. 1,900 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని మరో రూ. 1,000 కోట్ల కోసం ఢిల్లీ వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్అండ్బీ శాఖ ద్వారా రూ. 26 వేల కోట్లు, నేషనల్ హైవేస్ ద్వారా రూ. 40 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. రూ. 13 వేల కోట్లతో చేపట్టే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పైలాన్‌ను నల్లగొండ జిల్లా కనగల్ మండల కేంద్రంలో ప్రారంభించామని పేర్కొన్నారు.? హైదరాబాద్ ఫోర్ లైన్, అలాగే రూ. 11 వేల కోట్ల రీజనల్ రింగ్ రోడ్డు పనుల టెండర్లు జులై 6న జరుగుతాయి. గుర్రంపూడు దాటిన తర్వాత 3 కి.మీ.ల దూరం నుండి అమరావతి వయా బందర్ వరకు గ్రీన్‌ఫీల్డ్ సిటీ హైవే డీపీఆర్ పూర్తయి టెండర్ దశకు చేరింది. మన్ననూరు-శ్రీశైలం మధ్య 52 కిలోమీటర్ల ఎలివేటర్ కారిడార్ ఫ్లైఓవర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. 3 నెలల్లో డీపీఆర్ పూర్తి చేసి క్యాబినెట్ ఆమోదంతో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

**-సభ విజయవంతంపై కృతజ్ఞతలు...**

నల్లగొండ ఎన్జీ కళాశాలలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బహిరంగ సభకు ప్రజలు ఊహించని రీతిలో తరలివచ్చి విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ నాయకులకు, ప్రజలకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు బాలు నాయక్, కుందూరు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




**అక్షర కలం,చౌటుప్పల్**

సంస్థాన్ నారాయణపురం రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఆర్ సి. నెంబర్,1228,వై డిఆర్, తేదీ 23.6.2026 ననుసరించి నోటీసు =ఎ. 01 / 2026/ నారాయణపురం/ఎలక్షన్స్, తేదీ 29.6.2026 ప్రకారం నారాయణపురం చేనేత సహకార సంఘం లిమిటెడ్ కు ఎన్నికల నోటిఫికేషన్ ను ఎన్నికల అధికారి కె. ప్రవీణ్ కుమార్ సోమవారం విడుదల చేశారు.చేనేత సహకార సంఘం భవనంలో పర్సన్ ఇన్చార్జి, మేనేజర్,చేనేత సహకార సంఘం సభ్యుల సమక్షంలో ఈ నోటిఫికేషన్ ను విడుదల చేశారు. వచ్చే నెల 2,3,4,తేదీలలో నామినేషన్ల స్వీకరణ.తేదీ. 5.7.2026 నామినేషన్ల పరిశీలన.తేదీ 06.07. 2026 న నామినేషన్ల ఉపసంహరణ, ఎన్నికల గుర్తుల కేటాయింపు ఉంటుంది.తేదీ 10.07.2026 న పోలింగ్,అదే రోజు ఫలితాల ప్రకటన.ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎన్నికల నోటిఫికేషన్ లో ప్రకటించామని,సహకార సంఘం నోటీసు బోర్డుపై ప్రదర్శించామని ఆయన తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభ అద్భుత విజయవంతం

## -- డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత



**అక్షరకలం నల్గొండ**

నల్గొండలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభ అద్భుతంగా విజయవంతమైందని నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత హర్షం వ్యక్తం చేశారు. సభను ఇంతటి ఘనవిజయం చేసిన నల్గొండ జిల్లా ప్రజలకు, ముఖ్యంగా భారీగా తరలివచ్చిన మహిళా సోదరీమణులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ఆదరణ కలిగిన ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సభతో మరోసారి రుజువైందని, ఇది చూసి తట్టుకోలేకే ప్రతిపక్షాలు దిక్కుతోచక అసత్య ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ?దేశంలోనే ఆదర్శవంతమైన ప్రజా పాలన అందిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లాకు జరిగిన మేలు శూన్యమని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండున్నర ఏళ్లలోనే జిల్లా అభివృద్ధికి వేల కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్, నెల్లికల్, కిష్టరాంపల్లి, బ్రాహ్మణ వెల్లంల, చర్లగూడెం రిజర్వాయర్లను పూర్తి చేయకుండా నల్గొండ రైతులను వంచించిన బీఆర్ఎస్.. నేడు మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి రైతులను రాజు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంపై వారు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు ఓటు ఎందుకు వేయాలో చెప్పే పరిస్థితి కూడా ఆ పార్టీలకు లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్, ఎండి. ముంతాజ్ అలీ, మేకల రాజేందర్ రెడ్డి, దామనూరి అశోక్, చర్లపల్లి గౌతం, పగిళ్ల రాజు, వేముల గోపీనాథ్, వెంకటరత్నం, గుర్రం కోటేష్, ఎండి అజీస్, సయ్యద్ నాగుల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు చేనేత సహకార సంఘానికి మోగిన ఎన్నికల నగారా...!

**--- వచ్చే నెల 10న పోలింగ్**

**అక్షరకలం, చండూరు:**



చండూరు చేనేత సహకార సంఘం ఎన్నికలకు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ లభించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్‌ను ఎన్నికల అధికారి సోమవారం నాడు విడుదల చేసి, దాని ప్రతులను చేనేత సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ జూలూరు శ్రీనివాస్, మేనేజర్ తిరాందాస్ బిక్షమయ్యకు అందజేశారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం జూలై 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనుండగా, జూలై 5న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణతో పాటు అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ నిర్వహించనున్నారు. అనంతరం జూలై 10వ తేదీన పోలింగ్ జరగనుందని, ఓటింగ్ ముగిసిన వెంటనే అదే రోజు ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించడంతో పాటు కొత్త పాలకవర్గాన్ని నియమించనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. నోటిఫికేషన్ విడుదల కావడంతో చేనేత సంఘం సభ్యుల్లో ఎన్నికల వాతావరణం ఊపందుకుంది.

# భూసేకరణ వేగవంతం.. ప్రజావాణి అర్జీల తక్షణ పరిష్కారం

## అధికారులకు కలెక్టర్ చంద్రశేఖర్ కీలక ఆదేశాలు

## ఇరిగేషన్ ప్రాజెక్టులు, సీఎంఓ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి





**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. డిండి, దున్నపోతుల గండి తదితర ప్రాజెక్టుల భూసేకరణ మొదలుకొని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేసి పూర్తిచేసేలా ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సాధారణ ప్రజావాణి తో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని,పెద్ద శాఖలలో 5 కు మించి ఎక్కువ ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా చూడాలని, చిన్న శాఖలలో అసలు ఫిర్యాదులే పెండింగ్ లేకుండా పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఎప్పటిలాగే వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో ప్రవేశాల కోసం వచ్చిన దరఖాస్తులను ఆయా సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు పరిశీలించి వాటికి ప్రాధాన్యత ఇచ్చి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయాలని చెప్పారు. వనమహోత్సవం కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని పాఠశాలలు, హాస్టల్లలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, ప్రతి విద్యార్థితో ఒక మొక్క నాటించి సంరక్షించే బాధ్యత అప్పగించాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని, ఎక్కడ ఇబ్బంది రాకూడదని, ఇదే సమయంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేసి నష్టపోకుండా అవగాహన కల్పించాలని, వర్షాలు వచ్చినప్పుడు పంటలు సాగు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు అన్ని సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని, వచ్చేనెల మొదటి వారంలో ఫుడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహించాలని, జిల్లా అధికారులందరూ మంగళవారం లోగా టూర్ డైరీలు సమర్పించాలని ఆదేశించారు. శాఖలకు సంబంధించి నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. మిర్యాలగూడలో పైలెట్ పద్ధతిన చేపట్టిన నక్ష సర్వే పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ దశరథ్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనింగ్) శ్రీకాంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 65,ఇతర శాఖలకు 41,మొత్తం 106 ఫిర్యాదులు వచ్చాయి.

## ఎస్ ఐ ఆర్ ఓటర్లకు అవగాహన కల్పించాలి. ---- టీడీపీ నేత ముద్రగడ వంశీ,సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :-**

ఎస్ ఐ ఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ గురించి ఓటర్లకు అవగాహన కల్పించాలని ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ విజయనగర్ విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చందావత్ రమేష్ బాబు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ ఇండియన్ రివిజన్ (ఎస్ఐఆర్ )ప్రక్రియ మొదలైందని మీ ఓటు మీ కుటుంబ సభ్యుల ఓట్లు మ్యాపింగ్ చూసుకోవాలని ముద్రగడ వంశీ చందావత్ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ,సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ ఎస్.సి ఆర్ కోసం బి ఎల్ ఓ లు మీ ఇంటికి వచ్చి ప్రతి ఓటర్ కి ఫామ్ అందిస్తారని అందులో మీ వివరాలను నమోదు చేసి ఫోటో అంటించి తిరిగి వారికి అందించాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కల్పించాలని అందులో బిఎల్ఓ, బిఎల్ఏ లదే కీలకపాత్ర అని వారన్నారు, నియోజకవర్గ వ్యాప్తంగా బోగస్ ఓట్లను తొలగింపు పై ప్రత్యేకంగా అవసరమని అలాగే అర్హత లేని వారిని గుర్తించి అప్రమత్తంగా వ్యవహరించాలని చనిపోయిన వలస వెళ్లిన వారి ఓట్లను గుర్తించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని, అరకులైన నూతన యువ ఓటర్లను నమోదు బాధ్యతను కూడా తీసుకోవాలని ప్రతి ఓటర్ పేరు మీద వచ్చిన ఫామ్ తిరిగి ఇవ్వబడదనీ వివరాలు నమోదు చేసేటప్పుడు జాగ్రత్తగా నమోదు చేసుకోవాలన్నారు.ఏదైనా తెలియక పోతే మీ బి ఎల్ ఓ ని, బిఎల్ఎ లను లేదా సర్పంచ్ ను సంప్రదించాలని అన్నారు అలాగే 2002లో ఇక్కడ ఓటు వేయని ఈ ఊరి కోడళ్ళు మీ మీ ఊర్లలో మీ కుటుంబ సభ్యుల వివరాలు (తల్లిదండ్రులు లేదా మీ తాతల) ఓటు వివరాలు తెలుసుకొని ఇక్కడ నమోదు చేసుకోవాలి అని అన్నారు నెలరోజులు సాగే ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయి తమ ఓటునునమోదుచేసుకోవాలని,సూచించారు. ఈ కార్యక్రమం లో బి ఎల్ ఓ ధనసరి వంశీ, వార్డు సభ్యులు అజయ్, భద్రు, వసంత, గ్రామస్థులు విజయ్, నాని,రాజేష్,శ్రీనివాస్,అనిల్, శ్రీను,బాలా, శంకర్, దివ్య, కవిత, స్వప్న, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి అని ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి

**అక్షరకలం దేవరకొండ**

మున్సిపాలిటీల్లో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని కార్మికులు ముట్టడించారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ రంగంలో పని చేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని కోరారు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలి. పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా నెలకు రూ. 26,000 వేతనం చెల్లించాలి.మున్సిపల్ కార్మికులందరికీ 'ఇందిరమ్మ ఇళ్లు' లేదా ఇళ్ల స్థలాలు కేటాయించాలి.కార్మికులందరికీ ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి. పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ (పి ఎఫ్ ) బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు యాదగిరి, మున్సిపల్ యూనియన్ నాయకులు పొట్ట తారమ్మ, అంకూరి భిక్షపతి, పొట్ట ముత్తమ్మ, కాటవోని యాదయ్య, కడారి సాయికుమార్, అంకూరి ప్రశాంత్, సురేష్, మహేష్, బక్కయ్య, లక్ష్మయ్య, విజయలక్ష్మి, దుర్గమ్మ, రుద్రమ్మ, అరవింద, సుజన, వి.జి. ఇందిరమ్మ, రేణుక, జయమ్మ, మారతమ్మ, సుశీల, విమల, సుమలత, రాజమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# బీఎల్‌వోలే స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలి

## బీఎల్‌వోలు అందజేసిన ఫారాలను పూర్తి చేసి తిరిగి ఇవ్వాలి.

## ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి సమర్పిస్తేనే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు నమోదు.....

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు పంపిణీ చేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి ఓటరు పూర్తిగా నింపి తిరిగి సమర్పిస్తేనే వారి పేరు ముసాయిదా ఓటరు జాబితాలో నమోదు అవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత ఉన్నతా ధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతి, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బీఎల్‌వోలే స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని, ఈ బాధ్యతలను ఇతరులకు అప్పగించడం లేదా వారి ద్వారా సర్వే నిర్వహించడం అనుమతించబోదని స్పష్టం చేశారు. సూపర్‌వైజర్లు తమ పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో నిరంతరం పర్యటిస్తూ బీఎల్‌వోల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు.ఓటర్లకు సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన 1950 ఓటర్ హెల్ప్‌లైన్, కలెక్టరేట్, ఈఆర్వో కార్యాలయాల్లోని హెల్ప్‌డెస్క్‌ల వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదురైతే ప్రజలు హెల్ప్‌లైన్, హెల్ప్‌డెస్క్‌ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.విధుల నిర్వహణ సమయంలో బీఎల్‌వోలు ఎన్నికల సంఘం అందజేసిన టీ-షర్ట్, క్యాప్, ఐడీ కార్డు, బ్యాగ్‌ను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. దీంతో ప్రజలు వారిని సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదగా, సహనంతో వ్యవహరించాలని బీఎల్‌వోలకు సూచించారు.ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, ఓటరు అవగాహన కార్యక్రమాలు, క్షేత్రస్థాయి అధికారుల పర్యటనలు, ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 55 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందన్నారు. జిల్లాలో వంద శాతం ఫారాలు పంపిణీ చేసి, పూర్తిగా నింపిన ఫారాలను సేకరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నామని చెప్పారు. ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో ప్రజలకు అవసరమైన సహాయం అందించేలా బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు .

# ఆర్టీసీ బస్సు బోల్తా ఎమ్మెల్యే విజయుడు చొరవతో ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను ఆసుపత్రికి తరలింపు,



**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

పెబ్బేరు సర్కిల్ సమీపంలో వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అదుపు తప్పి బోల్తా పడడంతో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే ఆలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆయన చొరవతో గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లలో ఆసుపత్రికి తరలించి, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, అధికారులను ఆదేశించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలను ఎమ్మెల్యే స్వయంగా పర్యవేక్షించగా, పోలీసులు, వైద్య సిబ్బంది సమన్వయంతో సహాయక కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగాయి. ఎమ్మెల్యే శ్రీ విజయుడు తక్షణ స్పందనపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు.

# కూరగాయల వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించాలి.



**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :-**

నూతనంగా ప్రారంభించబడిన కూరగాయల మోడల్ మార్కెట్లో వ్యాపారస్తులు, వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మునిసిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు ఎండీ . అబ్దుల్ జబ్బార్, మాజీ ఉపాధ్యక్షులు ఎస్కె . అబ్దుల్ నబి, నారపాక వసంతరావు, ఎస్ కె.గాజి, పర్కపల్లి రవి, లలితకుమార్ పాసి, ఎస్.కె. ఇమ్రాన్,టీ.శ్రీనివాస్, తుంగపల్లి మహేష్, ఖమ్మ, గోల్డ్ ఇమ్రాన్, వంగ సునీల్, బజారు సత్యనారాయణ, మునిగంటి శివ,ఎం డి.అమీర్ పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు) భద్రాచలం.

## నియోజకవర్గ నూతన కమిటీఎన్నిక.

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికఏకగ్రీవంగా జరిగింది. సోమవారం భద్రాచలం పట్టణంలో ఉన్న రాఘవ నిలయం రెడ్డి సత్రం యందు నిర్వహించినసమావేశంలో ఈనూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జాతీయకౌన్సిల్.సభ్యులు బి.వి.రమణరెడ్డి,జిల్లాఅధ్యక్షులుగా .వెంకటరత్నం,కార్యదర్శి జానుమాల.రమేష్, ల సమక్షంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియావిభాగాలకు నూతన కమిటీలఈ ఎన్నికల వివరాలను నేషనల్.కమిటీసభ్యులుబి,వి,రమణారెడ్డి అధికారకంగా వెల్లడించారు.. భద్రాచలంనియోజకవర్గం ప్రింట్ మీడియానూతన కమిటీ అధ్యక్షులుగా భూక్య.రంజిత్ నాయక్,(ప్రజా జ్యోతి)ఉపాధ్యక్షులుగా కాట.సత్యం, (సూర్య) మహేష్( నమస్తేతెలంగాణ), పందిళ్ల పల్లి.వెంకటేశ్వర్లు,కార్యదర్శి పరచూరి.రవీంద్రబాబు,చర్ల,సహాయ కార్యదర్శి కాసిం(ఆంధ్రప్రభ )దుమ్ముగూడెం.సహకారదర్శిపి,బాబు,తెలుగు ప్రభ భద్రాచలం,కోశాధికారి బొల్లె రాంబాబు,దుమ్ముగూడెం,కార్యవర్గ సభ్యులు,విజయ్ వినోద్,సతీష్, శ్రీనివాస రావు,అనిల్,




ఆర్.వెంకట్, (అక్షరకలం)ఉలవ.వెంకటేష్,ఎలక్ట్రానిక్ మీడియా.అధ్యక్షులుగా శ్రీహరి, (టీవీ5 ) కార్యదర్శి జయరాం,(10 టీవీ) ఉపాధ్యక్షులు,వెంకటేష్,( క్యూ న్యూస్) శివ,సహాయ కార్యదర్శి మోహన్ రావు,రామకృష్ణ,కోశాధికారి బాలకిరణ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేషన్ రెడ్డి,(ఆర్ టి) కార్యవర్గ సభ్యులు,రామలక్ష్మణ్,జగన్,ఈ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఎన్నికైన ప్రతినిధులు తెలిపారు.

# ఏరువాక పౌర్ణమి సందర్భంగా కాడెద్దుల ర్యాలీ ఘనంగా నిర్వహించిన 7వ వార్డు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్

**గద్వాల్, జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గద్వాల్ పట్టణంలోని 7వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో సోమవారం సంప్రదాయబద్ధంగా కాడెద్దుల ర్యాలీ ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలు, అలంకరణలతో సింగారించిన కాడెద్దులతో నిర్వహించిన ఈ ర్యాలీ స్థానిక ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్ మాట్లాడుతూ, రైతు సంస్కృతికి ప్రతీక అయిన ఏరువాక పౌర్ణమి పండుగను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వ్యవసాయ సంప్రదాయాలను పరిరక్షిస్తూ రైతుల కష్టాన్ని గౌరవించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ర్యాలీలో వార్డు ప్రజలు, యువకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా ముందుకు సాగారు. సంప్రదాయ వాయిద్యాల నడుమ జరిగిన ఈ కాడెద్దుల ప్రదర్శన పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్ చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సాంస్కృతిక వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని కోరారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా గద్వాల్ పట్టణంలో పండుగ శోభ నెలకొంది. ఈ కార్యక్రమంలో నాగరాజు, గోపాల్, మనోజ్ కుమార్, కబడ్డీ కృష్ణ, పెద్దింటి లచ్చి, మునిస్వామి వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# తుక్కపురంలో పెద్దమ్మతల్లి కళ్యాణం అంగరంగ వైభవం

**ఆత్మకూరు (ఎం)అక్షర కలం**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని తుక్కపురం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాట రాములు, ఆత్మకూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిస్ చందర్ గౌడ్,కోరే బిక్షపతి ,సర్పంచ్ సంఘ పాక శ్రీవాణి మహేష్, ముదిరాజ్ సంఘం 63 మంది గుడి నిర్మాణ దాతలు, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీల్లో మోడల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**మందమర్రి, జూన్ 29 అక్షర కలం:**

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవనంలో ఆదివారం టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీలో పట్టణానికి చెందిన పిఎంశ్రీ మోడల్ (ఆదర్శ) పాఠశాల విద్యార్థులు తమ అత్యద్భుత నృత్య ప్రదర్శనను నిర్వహించి, పలు బహుమతులు కైవసం చేసుకున్నారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, పాఠశాల అధ్యాపక



బృందం, బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీలో పాఠశాలకు చెందిన విద్యార్థులు గౌసియా సుల్తానా బృందం జానపద సీనియర్ విభాగంలో మూడవ బహుమతి సాధించగా, సోలో జానపద విభాగంలో భూక్య శ్రీజ ప్రథమ బహుమతి సాధించిందని తెలిపారు. మోడల్ పాఠశాలలో చదువుతోపాటు వివిధ కళల్లో విద్యార్థులు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సొంత గ్రామం పై మమకారంతో లక్షలాది రూపాయల ఖర్చు చేస్తున్న వ్యాపారవేత్త ఇల్లూరు బాల వెంకటరమణ గుప్తా

**గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా పరిధిలోని లింగన్వాయ్ గ్రామానికి చెందిన బాల వెంకటరమణ గుప్తా వ్యాపార నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్నారు. తన సొంత గ్రామమైన లింగన్నవాయి గ్రామానికి తన వంతు సహాయంగా గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడమే కాకుండా గ్రామాన్ని దత్తతగా స్వీకరించి గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో పేద విద్యార్థులు విద్యనభ్యసించేందుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులకు తన వంతు సహాయంగా వారి ఫీజులను చెల్లిస్తూ ఉన్నత విద్యను ప్రోత్సహించి వారు ఆర్థికంగా స్థిరపడేందుకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. బాల వెంకటరమణ గుప్తా సహాయ సహకారాలతో ఉన్నత విద్యను అభ్యసించిన గ్రామానికి చెందిన ఒక విద్యార్థి అమెరికాలో స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదిగినట్లు వారు తెలిపారు. లింగన్వాయి గ్రామంలో విద్యుత్ సమస్య కొరతను తీర్చేందుకు రైతు కమిటీ బృందం సభ్యులు గత కొంతకాలంగా రాజకీయ నాయకులను అధికారులను సంప్రదించగా గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలము అవసరమవుతుందని అధికారులు తెలుపగా ఈ విషయాన్ని రైతు కమిటీ బృందము ఇల్లూరు బాల వెంకటరమణ గుప్త దృష్టికి తీసుకెళ్లడంతో తన గ్రామానికి ఎల్లవేళల సహాయ సహకారాలు అందించే ఆయన తన సొంత పొలం 1/2 అర ఎకరం పొలాన్ని విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తుల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని రైతు సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. స్థలం కేటాయించడంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రెండున్నర కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 15 లక్షల రూపాయల విలువచేసే భూమిని ఉచితంగా గ్రామానికి అందజేసిన బాల వెంకటరమణ గుప్తకు రైతు సంఘం అధ్యక్షులు బి చిన్నయ్య ఉపాధ్యక్షులు ఎం రామచంద్రుడు ఏ జయరాములు కోశాధికారి వినయ్ కుమార్ గౌడ్ నాగరాజు గ్రామ పెద్దలు సింగసాని శ్రీనివాస చంద్రశేఖర్ రెడ్డి గుర్రం నాగిరెడ్డి అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వానికి -- ప్రజలకు మధ్య వారధి మీడియా:మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్:

**హైదరాబాద్ : జూన్ 29,( అక్షర కలం న్యూస్ ):**



ప్రజలకు ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో మీడియా కీలకమైన వారధిగా పనిచేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.సోమవారం జగిత్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు 2026--28 కాలానికి సంబంధించిన నూతన అక్రిడిటేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్తంభమని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని అన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను వాస్తవాలకు అనుగుణంగా ప్రజలకు చేరవేస్తూ జర్నలిస్టులు ప్రజాస్వామ్య పరిరక్షణలో ముఖ్యమైన బాధ్యతను నిర్వర్తిస్తున్నారని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమం కోసం పలు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టుల విధి నిర్వహణకు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ, బాధ్యతాయుతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని కోరారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



**అక్షర కలం సిద్దిపేట జూన్ 29 :**

నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది.ఈ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డిపాల్గొని శ్రీ భక్తాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు.అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయాలు సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని, సేవాభావాన్ని, భక్తి తత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట గ్రామ సర్పంచ్ సశీగు పురేందర్ గట్ల మల్యాల మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఓజల్,గోవిందారం రవి,ముత్యాల కరుణాకర్ మరియు గ్రామ ప్రజలు, భక్తులు, యువకులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలే అందించాలి

### ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



**అక్షర కలం సిద్దిపేట జూన్ 29:**

నంగునూరు మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువులు,రసాయన మందుల దుకాణాలను సోమవారం ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ తనిఖీ చేశారు.దుకాణాల్లో నిల్వ ఉన్న విత్తనాల నాణ్యత, గడువు తేదీలు, ధరల జాబితా, విక్రయ విధానాలను పరిశీలించి వ్యాపారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ కాలం చెల్లిన విత్తనాలు విక్రయించరాదని, ఎంఆర్పీ కంటే అధిక ధరలు వసూలు చేయొద్దని స్పష్టం చేశారు. రైతులకు ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సన్న వడ్ల విత్తనాలనే రైతులకు అందించాలని, ప్రభుత్వ నిబంధనలను (నార్మ్స్) తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యాపారులను కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు,దుకాణ యజమానులు, నంగునూర్ యువత పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన పీపీ సాదుల ఆత్మ రాములు

**అక్షర కలం సిద్దిపేట జూన్ 29:**

సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి.సుదర్శన్ ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మ రాములు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం న్యాయ వ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై కొద్దిసేపు ఆత్మీయంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. సుదర్శన్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు.కక్షిదారుల తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపిస్తూ,బాధితులకు న్యాయం జరిగేలా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు



మరింత విశ్వాసం పెరిగేలా ప్రతి కేసును బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.జీవన్ రెడ్డి,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నరసయ్య, కనకయ్య, లావణ్య, సీడీవోలు శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, కిష్టయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల వివరాలు బిఎల్ఓ యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 29:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాలు అందించి ఓటర్ల నుండి సేకరించిన సమాచారం బిఎల్ఓ యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 21, 15 వార్డులలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను మండల తహశీల్దార్ సతీష్ కుమార్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని, ఓటర్ల నుండి సేకరించిన వివరాలను బిఎల్ఓ యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా



నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బిఎల్ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బిఎల్ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పర్యవేక్షించిన....- మెదక్ కలెక్టర్ ప్రతి మాసింగ్.....

**మెదక్ /కొల్చారం జూన్29(అక్షర కలం):-**

ఓటరు జాబితాల ఖచ్చితత్వం కోసమే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఓట్లు తొలగిస్తారనే అపోహలను ఎవరూ నమ్మ వద్దని జిల్లా కలెక్టర్



ప్రతిమా సింగ్ అన్నారు.ఈ నెల 25 నుంచి ప్రారంభమైన (సర్) ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. అందులో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలోని మెదక్ మున్సిపాలిటీ లోని గాంధీనగర్ పిఎస్ నెంబర్ 135లో సర్ ను తాసిల్దార్, లక్ష్మణ్ బాబు డిప్యూటీ తాసిల్దార్ తో కలిసి కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని కలెక్టర్ పరిశీలించారు. అంతేకాకుండా ఎన్యూమరేషన్ ఫారాలను ఎలా నింపాలో ఇంటి యజమానికి అర్థం అయ్యేలా వివరించాలన్నారు నింపిన ఫారాలను రెండు, మూడు రోజుల్లో తిరిగి బీ ఎల్ వో లకు అందజేయాలని తెలిపారు. రెండు రోజుల్లో గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలని బీ ఎల్ వో లను ఆమె ఆదేశించారు. ఫారాలు ఇచ్చేటప్పుడే ఓటర్ల అనుమానాలను బీఎల్ వోలు నివృత్తి చేయాలన్నారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలలో అన్ని వివరాలు రాసి తిరిగి ఇచ్చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....



**మెదక్/ కొల్చారం జూన్29(అక్షర కలం):-**

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , అదనపు కలెక్టర్ నగేష్ లు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి లో 83 దరఖాస్తులను స్వీకరించారు.అందులో భూ భారతి 33, ఇందిరమ్మ ఇండ్లు 14, పెన్షన్లు 4, సాధారణ 32, మొత్తం 83 దరఖాస్తుల స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తక్షణమే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించాలన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా పంపిణీపై రైతులు ఆందోళన



**అక్షర కలం రాజన్న సిరిసిల్ల**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన చేపట్టారు.యూరియా ఎరువును యాప్ ద్వారా కాకుండా నేరుగా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.యాప్ విధానం కారణంగా చాలా మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాంకేతిక సమస్యలతో ఎరువులు సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్న సమయంలో యూరియా అందక పంటలు దెబ్బతింటాయని రైతులు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి యాప్ విధానాన్ని పక్కన పెట్టి, పాత విధానంలోనే నేరుగా యూరియా పంపిణీ చేపట్టాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు.

## సాయిచంద్ కి ఘన నివాళులు అర్పించిన-బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్,

**వనపర్తి జూన్ 29 ప్రతినిధి అక్షర కలం వై రమేష్**



తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ కి ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన పాటల ద్వారా తెలంగాణ ఉద్యమంలో ప్రజలను జాగృతం చేసిన ఆయన, అశేష కళాకారుల గుండెల్లో, ప్రజల మదిలో ఎప్పటికీ చిరస్మరణీయుడిగా నిలుస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాములు నాయక్, సాలమ్మ నాయక్, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక సాగారో.. రన్నో చిన్నన్నా..

**మెదక్/కొల్చారం, జూన్29( అక్షర కలం):-**



వాగులు, వంకలు, ఏరులు అన్నీ వానాకాలంలో కలిసి 'పోయి ప్రవహించి పంటలకు ప్రాణంగా నిలుస్తాయి కాబట్టి ఏరువాక అని పేరు వచ్చిందని కొంత మంది అభిప్రాయం. ఏరు అంటే ఎద్దులకు కట్టి దున్నటానికి సిద్ధంగా ఉన్న నాగలి అని అర్ధం. వాక అంటే దున్నటం. నాగలితో భూమిని దున్నుతున్నప్పుడు ఏర్పడిన చాలును "సీత" అంటారు. నాగరికత ఎంతగా ముందుకు సాగినా.. నాగలి లేనిదే పని జరగదు. రైతు లేనిదే పూట గడవదు. అలాంటి వ్యవ సాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి. దీనినే పూల పౌర్ణమి అని కూడా అంటారు. ఇంతకీ ఈ ఏరువాక పౌర్ణమి విశిష్టత ఏమిటి... దాన్ని ఈరోజు ఎందుకు చేసుకుంటారంటే.. వైశాఖ మాసం ముగిసి జ్యేష్టం మొదలైన తరువాత వర్షాలు కురవ డం మొదలవుతాయి. ఒక వారం అటూ ఇటూ అయినా కుడా జ్యేష్ఠ పౌర్ణమి నాటికి తొలకరి పడక మానదు. భూమి మెత్తబడకా మానదు. అంటే నాగలితో సాగే వ్యవసాయపు పనులకు అది శుభారంభం అన్నమాట. అందుకనే ఈ రోజున ఏరువాక అంటే దుక్కిని ప్రారంభిం చడం అనే పనిని ప్రారంభిస్తారు. అయితే జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి వరకూ ఎందుకు ఆగడం, ఖాళీగా ఉంటే కాస్త ముందర నుంచే ఈ దుక్కిని దున్నేయ వచ్చు కదా అన్న అనుమానం రావచ్చు. ఎవరికి తోచినట్లు వారి తీరికని బట్టి వ్యవసాయాన్ని సాగిస్తే ఫలితాలు తారుమారైపో తాయి. సమష్టి కృషిగా సాగేందుకు పరాగ సంపర్కం ద్వారా మొక్క ఫలదీకరణం చేందేం దుకు, రుతువుకి అనుగుణంగా వ్యవసాయాన్ని సాగిం చేందుకు.. ఇలా రకరకాల కారణాలతో ఒక వ్యవసాయక క్యాలెండర్ ను ఏర్పాటు చేశారు మన పెద్దలు. అందులో భాగమే ఈ ఏరువాక పౌర్ణమి కొంత మంది అత్యుత్సాహంతో ముందే ప్రారంభించకుండా, కొందరు బద్దకించ కుండా ఈ రోజున ఈ పనిని చేపట్టక తప్పదు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీ**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన ఎం. శ్రీను తనకు గతంలో దివ్యాంగుల పెన్షన్ వచ్చేదని, సదరం సర్టిఫికెట్ చేసినప్పటికీ ఆగిపోయిందని తనకు పెన్షన్ మళ్ళీ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం 44వ డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన ఎస్.కే. నాజియా తన కూతురికి తలసేమియా వ్యాధి ఉందని సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ మంజూరు చేసి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం హిమాంనగర్ గ్రామ పంచాయతీ ప్రజలు, విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామపంచాయతీ ప్రాథమికోన్నత పాఠశాల ఆక్రమణలను తొలగించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్



రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన చాగంటి శ్రీదేవి తనకు సర్వే నెంబర్ 591/1/2 లో రెండు ఎకరాల భూమి ఉందని, దానిని అక్రమంగా సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకోవడం జరుగుతుందని, ధరణిలో సర్వే నెంబర్ మిస్ మ్యాచ్ అయిందని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కూసుమంచికి రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955